# 'మా లోగోను పొరపాటుగా వాడారు'

**ఈనాడు, హైదరాబాద్** : ఇటీవల కేంద్ర ప్రభుత్వం గుర్తింపు రద్దు చేసిన ఎన్‌జీవో సంస్థల్లో అక్కినేని ఫౌండేషన్ సంస్థ కూడా ఉన్నట్లు చెబుతూ, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా లోగోను పొరపాటుగా కొన్ని ప్రసారమాధ్యమాల్లో వాడారు. అయితే అక్కినేని ఫౌండేషన్‌కు, తమ సంస్థకు సంబంధం లేదని అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్ తోటకూర ఒక ప్రకటనలో తెలిపారు. అక్కినేని ఫౌండేషన్ భారతదేశంలో నాగేశ్వరరావు స్థాపించిన ఎన్‌జీవో సంస్థ అని, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థను ఏఎన్ఆర్ మరణానంతరం 2014లో అమెరికాలో ఏర్పాటు చేశామని ప్రసాద్ తెలిపారు.